# Official Spokesperson's response to a query about an OIC statement on the unfortunate incident in the Indian State of Assam

October 08, 2021

---

# భారతీయ రాష్ట్రమైన అస్సాంలో దురదృష్టకర ఘటనపై ఓఐసీ చేసిన ప్రకటనకు సంబంధించిన ప్రశ్నకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 08, 2021

**భారతీయ రాష్ట్రమైన అస్సాంలో దురదృష్ట ఘటనపై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) చేసిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి శ్రీ అరిందం బాగ్చి ఈ విధంగా స్పందించారు:**

భారతీయ రాష్ట్రమైన అస్సాంలో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనపై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) వాస్తవ విరుద్ధమైన, తప్పుదోవ పట్టించే ప్రకటనను జారీ చేయడం ద్వారా మరోసారి భారత అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యలు చేయడంపై భారత్ తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తోంది. భారతీయ అధికారులు దీనికి సంబంధించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకున్నారు. భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఓఐసీకి ఎటువంటి అధికారం లేదని, స్వప్రయోజనాల కోసం కొన్ని శక్తులకు ఇది వేదికగా మారకూడదని మేము పునరుద్ఘాటిస్తున్నాము. ఇటువంటి అనవసరమైన ప్రకటనలు అన్నింటినీ భారత ప్రభుత్వం తిరస్కరిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాబోవని ఆశిస్తోంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.